# పరమ దయాల్ మహారాజ్

## ప్రతి సత్సంగంలోనూ పంచిన ఆణిముత్యాలు

1. సదా శుభసంకల్పం చేయాలి. శుభసంకల్పమస్తు.

2 నీ కెవరిమీద విశ్వాసం కుదిరితే వారి నొక్కరినే పరిపూర్ణంగా విశ్వసించు. ఈ రోజు దేవిని, రేపు రాముని, ఎల్లుండి కృష్ణుని లేదా బాబాజీని కొలిస్తే రెంటన చెడ్డ రేవడిలా అవుతావు.

3. నీ స్వార్థంకోసం ఎవరినీ మోసం, దగా చేయకూడదు.

4. అన్యాయంగా ఇతరుల సొమ్ము కైవసం చేసుకోకూడదు.

5. ఎవరితిండి వారే సంపాదించుకుని తినాలి.

6. స్త్రీలే జాతి నిర్మాతలు. సత్సంతానాన్ని కనండి.

7. సత్యమైన సత్పురుషుడైన సద్గురువు శరణు వేడుకో. దొంగ గురువుల నుండి తప్పించుకోవాలి.

8. నామం జపించేముందు నీవు నిష్కల్మషుడవై, నిజాయితీపరుడవు కావాలి. మనసు పవిత్రంగా వుంచుకో. లేదా ఆ నామమే నిన్ను తినేస్తుంది. నీయత్ కో సాఫ్ రఖో.

9. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం అభ్యాసం చేయండి.

10. గురు చరణాలే ప్రకాశం. జ్ఞానం, వివేకం, బుద్ధులే (సమఝ్) గురునామం. అంతరంలో ప్రకాశ దర్శనం చేసుకొనండి.

11. ప్రతిరోజూ దానం చేయండి. మీ పేదరికం దూరం అవుతుంది.

12 ఇళ్ళలో శాంతి నెలకొనేలా చూడండి. కలహాలు జరిగే ఇంట్లో ఏదో ఒక ఆపద నష్టం సంభవిస్తుంది.

13. జైసా కరోగే వైసా భరోగే.

14. నీ కేది లభించినా అది పూర్వజన్మలోనో లేదా ఇప్పటి జన్మలోనో చేసిన కర్మఫలమే తప్ప నిన్నెవ్వరూ సుఖపెట్టరు, కష్టపెట్టరు.

15. పూర్ణ విశ్వాసంతో గురువుని అంతరంగంలో దర్శింపచేసుకొని జనన మరణాల చక్రం నుండి విముక్తి పొంది నిజగృహానికి చేరడానికి ప్రయత్నించాలి.

16. నే నెవర్ని, ఎక్కడ నుండి వచ్చాను, ఎక్కడికి వెళ్తాను అసలైన భగవంతు డెవరు? ఎక్కడుంటాడు? నిజగృహానికి నేనెలా చేరుకోగలను? అని ప్రతి మనిషీ ఆలోచించాలి.

17. గురువుని మనిషి అని భావించకు. ఆయన పరిపూర్ణ సర్వాధారుడైన పరమాత్ముడని భావిస్తేనే నీవు ఇహపరాలలో జయం పొందుతావు.

18. మానసిక, శారీరక బ్రహ్మచర్యాన్ని పాటించు.

19. మనస్సు, వాక్కు, కర్మల ద్వారా శుద్ధంగా, పవిత్రంగా ఉండాలి.

20. మానవా! మనిషివి కమ్ము! ఇన్సాన్‌బనో, బీమాన్.

21. క్షమ, ప్రేమ, శుభ సంకల్పం, శరణాగతి, నిష్కామకర్మ, బ్రహ్మచర్య పాలన నిన్ను ఉద్ధరిస్తాయి.

22. సంత్ మతంలోకి రాదలిస్తే ముందుగా మాంస భోజనం, మద్యపానం, వ్యభిచారం, దొంగతనం వంటి అలవాట్లను విడిచిపెట్టు.

23. ఎవరికైనా బాకీవుంటే వెంటనే ఇచ్చేయి. ఎగ్గొడితే ఆ పాపకర్మనుండి

నిన్ను ఏ దేవుడూ, ఏ గురువూ, సంత్ మహాత్ముడూ రక్షించలేడు. మరో జన్మలోనైనా ఈ ఋణాన్ని తీర్చుకోక తప్పదు.

24. సజ్జన సాంగత్యంలో ఉండాలి. మనమందరం ప్రకాశ స్వరూపులమే!

25. సత్యమైన పరమ తత్వాధారుని చేరుకోవాలనే తపన కలిగినవారే దుఃఖ జీవులు. వారిని గురుదేశానికి తీసుకుపొమ్మని దాతా నన్ను ఆదేశించాడు.

# మంగళాచరణము

మంగళం గురుదేవ మూరతి, మంగళం పదపంకజం
మంగళం అవ్యక్త అనుపమ, మంగళం భవగంజనం

మంగళం ధుర్ పద నివాసీ మంగళం సత్ ఆసనం
మంగళం నిర్వాణ సద్గతి మంగళం జనరంజనం

మంగళం జ్ఞానాస్వరూపమ, మంగళం ఆనంద రూప్
మంగళం చైతన్య సదనమ, మంగళం సత సత్యభూప్

మంగళం యోగేంద్రమాయా, తీత మంగళ దాయకం
మంగళం సంసారసారమ అద్భుతం మునినాయకం

మంగళం త్రిగుణ రహిత అపరోక్ష ప్రోక్షనివాసనం
మంగళం త్రికాల జ్ఞాతా మంగళం భవనాశనం

ఆది కారణ మూలకారణ మధ్య ఆది అనంతజో
మంగళం కరుణా సదన శుభ తత్వ పరమ జగత్ప్రభో

ఆప్ ప్రగటే ఇస్ జగత్ మే జీవ కాజ సుధారనే
శబ్దనావ బనాయ సుందర జీవ దుఃఖిత ఉబార్‌నే

ప్రాణ్ తన్ మన్ కర్మవాణీ సబ్‌హై అర్పణ్ లీజియే
మైహుం శరణాగత తుమ్హారా దాస్ అపనా కీజియే

రాధాస్వామీ రాధాస్వామీ రాధాస్వామీ జప్ సదా
త్యాగ్ జగ్‌కే మోహ ధంధే పావుం భక్తి సంపదా

—o—

# సంత్ మతానికి అర్థాలు

## సత్సంగం

**11-11-1967 : మానవతా మందిరం**
హోషియార్‌పూర్

నిజబేపారీ నామ్‌కా హాట్ చలు భాయి
సాధు సంత్ గహకీ భయే గురు హాట్ లగాయీ

సార్ సబద్ కఛువస్తుహై సౌదాకరు భాయీ
భావ ఖులా పంచ రంగ్‌కా, ఖహులకరత్ దలాలీ

జాకే హాథ్ వివేక్‌హై, కరిదేత సవాయీ
పాప్ పున్న్ పలరా భయే, సురత్ భయీ దాండీ

జ్ఞాన్ ముసేరా డారికే, పూరా కరూ ఆయీ
కరి సౌదా ఘర్‌కో చలే, రోకా దర్‌బానీ

లేఖాదే నిజనామ్‌కా, కహే కాబేపారీ
పానీసే బానీ వహీ, గురుఛాప్ దిఖాయీ

ఇత్‌నా సున్ కాయల్ భయే జమ్ సీస్ నవాయీ
సంత్ చలే సత్‌లోక్‌కో, ఛోడా సంసారీ

కుందన్ భయే దర్‌బార్‌మే ప్రభు నజర్ గుజారీ
కహే కబీర్ బైరో సహో సిఖ్‌లేహు హమారీ

కాల్ కలప్ వ్యాపే నహీ, ఇహై నఫా తుమ్హారీ

సత్సంగం ప్రారంభంలో ఈ శబ్దం పాడిన తరువాత మహారాజ్‌గారు తమ సత్సంగం ప్రారంభించారు.

రాధాస్వామీ !

రాముని కలుసుకోవాలని, దర్శించి తీరాలనే కోరిక నాకు ఏడేళ్ళ ప్రాయం లోనే గాఢంగా కలిగింది. హిందూ ధర్మం నామజపం చేయుమని చెబుతుంది. నేను రామనామం జపంచేస్తూ ఎన్నోసార్లు జపమాలలు తిప్పాను. విష్ణు సహస్ర నామాలను పఠించాను. కానీ నా మనస్సు స్థిరం కాలేదు, జీవనంలోని అనుభవాలు మారసాగాయి. ఒకసారి నేను 24 గంటలపాటు ఎడతెరిపి లేకుండా ఏడ్చాను. డాక్టర్లు పరీక్షించి పిచ్చివాడయ్యాడన్నారు. తెల్లవారుఝామున అయిదు గంటలకు స్వప్నంలో కనిపించిన ఒక దృశ్యం నన్ను దాతాదయాళుని చరణాల్లోకి చేర్చింది. ఆయన నాకు లాహోర్‌లోని తన చిరునామా చెప్పి, బావినుండి నీళ్ళు చేది నాకు స్నానం చేయించాడు. ఆ తరువాత నామ దానమిచ్చాడు. ఇంతలో ఆ స్వప్నంలోనే మా నాన్నగారు వచ్చి నాపై దాతాదయాళ్‌కు ఫిర్యాదుచేశాడు. నేను ఏడవసాగాను. ఇంతలో నన్నెవరో నిద్రలేపారు. ఈ సంఘటన తరువాత నేను దాతా దయాళుని దగ్గరికి వెళ్ళిపోయాను. ఆయన్నే రామునిగా భావించి పూజించసాగాను. అయన నా సురత్‌ను గురుమతం వైపుకు, నామం వైపుకు మళ్ళించాడు.

ఆయన నాకు నామము ఉపదేశించి, "నీవు అసలైన రాముని కలుసుకో గోరితే సంతుల మార్గంలో నడకను కొనసాగించు. నానక్‌సాహెబ్, దాదూ, పల్టూ, కబీర్ సాహెబ్, రాధాస్వామీల మార్గాన్నవలంబించు.... ముందుకు సాగిపొమ్మ"ని చెప్పాడు. కానీ నేను ఈ సంతుమహాత్ముల ప్రవచనాల్ని చదివితే అందులో అన్ని మతాల, అన్ని ధర్మాల ఖండన ఉంది. కబీర్‌సాహెబ్, స్వామీజీ ఇంకా మరికొందరు సంతులు, రాముడినీ, కృష్ణుడినీ, వేదాంతాన్నీ, సూఫియత్‌నూ ఎవరినీ వదలకుండా విమర్శించారు. 1905 లో నేను నామదానం పొందాను. 1916 వరకు రోదించటం, ప్రార్థించటం తప్ప మరేదీ సాధించలేకపోయాను. ఎందుకు సాధన ఫలించలేదో నాకు అప్పట్లో స్పష్టంగా బోధపడలేదు. కానీ ఇప్పుడు నాకు అర్థమైపోయింది. ఎందుకంటే నా 18వ ఏటనే నాకు వివాహం జరిగింది. 16 సంవత్సరాల వయసుకే గృహస్థజీవనంలో బంధింపబడ్డాను. చిన్న వయసులో వివాహం చేసుకున్న కారణాన నేను నా అంతరంలో ప్రకాశ దర్శనం, శబ్దశ్రవణం చేసుకోలేకపోయాను.

1916లో నేను బ్రసాబాగ్దాద్‌కు వెళ్ళాను. 12 సంవత్సరాలపాటు నేను అక్కడ ఒంటరిగా ఉన్నాను. ఎంతో సాధన చేశాను. ప్రకాశాన్ని సందర్శించు కున్నాను. రాత్రిపూట చీకట్లో రగ్గు, దుప్పటి కప్పుకుని పడుకుని కూడా గది పైకప్పుకున్న దూలాల్ని లెక్కబెట్టగలిగేవాణ్ణి. ఎన్నోసార్లు శబ్దాన్ని విన్నాను. ఇదిగో నా ఎదుట కూర్చున్న ఈ పురుషోత్తమదాసు ఆ రోజుల్లో జలీవాలో స్టేషన్ మాష్టరుగా వుండేవాడు. నేను తార్ ఇనస్పెక్టరుగా వుండేవాడిని. నేను క్యాంపుకి వెళ్ళినప్పుడు ఇతని స్టేషన్‌లో దిగాను. నాకు బాగా జ్ఞాపకం ! అక్కడ నాలోగగనమండల శబ్దం ప్రతిధ్వనిస్తూ వినిపించేది. 12 సంవత్సరాల తరువాత బ్రసాబాగ్దాద్ నుండి భారతదేశానికి తిరిగి వచ్చాను. అప్పటివరకు నాకు సంతానం కలుగలేనందున దాతాదయాళ్ సంతానాన్ని పొందుమని ఆదేశించాడు. నేను సంతానం కోసమే భార్య దగ్గరికి వెళ్ళే సమస్య వుండేదికాదు. కానీ నేను విషయవాసనల్లో చిక్కుకున్నాను. నేను స్టేషన్ మాస్టర్‌గా వుండేవాణ్ణని చెప్పాను గదా, నాక్రింద పనిచేసే ఉద్యోగులు ఏదైనా తప్పుచేస్తే నాకు కోపం వచ్చేది. నేను ఎప్పుడూ అన్యాయంగా, అనుచితంగా డబ్బు సంపాదించలేదు. కానీ నా మనసులో నాకు ప్రమోషన్ రావాలనీ, జీతం పెరగాలనే కోరిక ఉండేది. నేను ఎన్నోసార్లు దాతాదయాళునితో నాపై నేనే ఫిర్యాదు చేసుకునేవాణ్ణి. మీరు నన్ను ఫకీర్ లేదా గురువును చేశారు కానీ నాలో ఇంకా చాలా అవగుణాలున్నాయి" అని.

ఇక మీరే ఆలోచించండి ! ఇంతగా శబ్ద ధ్వనులు విన్నాక కూడా, ఇంత ప్రకాశాన్ని చూశాక కూడా నాలో అవగుణాలు మిగిలి ఉన్నాయి. సంతులు నామ మహిమను గొప్పగా చెప్పి, నామ దానం తీసుకొమ్మంటారు. 'శబ్దం వింటే నేరుగా సత్‌లోకానికి వెళ్తావు' అని కూడా అంటారు. కానీ నీవు నామదానం పొంది శబ్దం విన్నంతమాత్రాన అవగుణ రహితుడివి అయిపోతావా? ఏమాత్రం కాలేవు. నేను శబ్దం విన్న తరువాత "కనీసం కాముకుడిని కాబోను" అనుకునే వాణ్ణి. మరి నేను కామం నుండి విముక్తుడి నయ్యానా ? లేదు. పరస్త్రీ వద్దకు నేనేనాడూ వెళ్ళలేదు. అయినా కామ ప్రలోభానికి లోనై నా భార్యదగ్గరకు వెళ్ళానుకదా ! క్రోధంనుండీ, లోభంనుండీ కూడా విముక్తుడిని కాలేదుకదా ? ఇక మరి నామదానం పొందినందుకు నాకేం లాభం కలిగింది ?

సత్యమైన నిజనామం యొక్క అవగాహన జ్ఞానం నాకు మీ సత్సంగీయుల వల్లనే కలిగింది. నామమంటే ఏమిటి ? అది పొందడానికి అర్హులెవరు ? అన్న

విషయాన్ని కబీర్ సాహెబ్ ఈ శబ్దంలో స్పష్టంగా వివరించారు. ప్రాపంచికులు చీకట్లో నడుస్తారు. అజ్ఞానంలో జీవిస్తారు. ఇందులో వారిని తప్పుపట్టవలసింది కూడా ఏమీలేదు. ఎందుకంటే వారికి పరమార్థ తత్వాన్ని, రహస్యాన్ని, అసలు సత్యాన్ని ఎవరూ వారికి చెప్పవేదు. నిజం చెబితే మందిరాలకు, ఆశ్రమాలకు డబ్బు ఇవ్వరనీ, తమ కార్యకలాపాలకు విఘ్నం కలుగుతుందని కొందరు స్వార్థపరులైన గురువులు అమాయకులైన భక్తుల్ని మోసగిస్తారు. ఈ దొంగ స్వాములనుండి తప్పించుకొని, నిజగృహానికి దారిచూపే నిస్వార్థమైన గురువును వెతుక్కోండి.

నేను నా కర్మవశాన అనుభవించినవీ, నాకు బోధపడినవీ ఈ కబీర్ శబ్దకు జోడించి వ్యాఖ్యానిస్తాను. ఎందుకంటే ఆయన వాణిలో పరిపూర్ణ సత్యం ఉంది. అందుకే ఈ శబ్ద్ వినగానే నాకు ఎంతో ఉత్సాహం కలుగుతోంది. నామం గురించి నాకు అర్థమైందే సరైనదని కబీర్ వాణి చెబుతున్నది.

**నిజబేపారి నామ్‌కా, హాట్ చలుభాయీ**

**సాధుసంత్ గహకీ భయే గురుహాట్ లగాయీ**

సార్ సబద్ కఛు వస్తుహై సౌదా కరుభాయీ

కలియుగంలో నామానికి అధిక ప్రాముఖ్యత ఉంది. అన్ని ధర్మాల్లో పంథాయిల్లో నామం ఉపదేశిస్తారు. నామమిమ్మని నాకు కూడా ప్రతిరోజు ఎన్నో ఉత్తరాలు వస్తుంటాయి. నేను ఎవరికి నామం ఇవ్వాలి ? నేను ఇంత శబ్దం విని, ఇంత ప్రకాశాన్ని చూశాక కూడా నాకింది ఉద్యోగులపై కోపగించుకున్నాను. మోహం తీర్చుకోడానికి నా భార్యదగ్గరికి వెళ్ళాను. ఇక నామదానం ఎలా ఇవ్వగలను ? కేవలం శబ్దం వినడమే నామంకాదు. కబీర్ సాహెబ్ సత్యాన్ని విప్పి చెబుతున్నాడు. సద్గురువు నామాన్ని అంటే సారశబ్దాన్ని కేవలం సాధువులకూ, సంతులకే ఇస్తాడు. నేను కూడా ఈ భావంతో ఏకీభవిస్తున్నాను. సాధువులు, సంతులే నిజనామానికి అర్హులు. సాధువు అంటే ఎవరు, ఎలాంటివారు అనే సంశయం మీలో కలుగుతుందనుకుంటాను. ఎవరిని సాధువు అనవచ్చో చెబుతాను వినండి ! ఎవరైతే తమ మనసును అదుపు చేయగలరో, ఎవరి మనసులో శక్తి ఉన్నదో, ఎవరైతే తమ మనస్సులో గురువుదో, దేవిదో, ఇష్టదైవందో రూపం ఏర్పరచుకొని ధ్యానం చేస్తారో వారిని సాధువులని అనవచ్చు.

ఇక సంతులంటే ఎవరు ? తమ అంతరంగంలో ప్రకాశం ఉత్పన్నం చేసుకున్న వారు సంతులు. నేనూ చాలాసార్లు ప్రకాశాన్ని సందర్శించాను. శబ్దాన్ని విన్నాను- ప్రకాశాన్ని చూసి, శబ్దాన్ని వినేవారిని సంతులంటారు. త్రికుటిలో సాధనచేసే వారు సాధువులనీ, భంవర్ గుహలో లేదా సత్‌లోకంలో ఉండేవాళ్ళని సంతులనీ అంటారు

అసలైన నామం ప్రభావంతో మన అంతరంగంలో అవగుణాలు సమసి పోయి మనం మన ఆది స్వరూపంలో కలిసిపోవాలి. ఇలాంటి స్థానం పేరే సారం. ఈ సారమే అసలైన నామం. దానికి అర్హులు, అధికారులు కేవలం సాధువులు, సంతులే. 1918 లో దాతాదయాళ్ "నీలో 99 అవగుణాలున్నా నీవు సత్యప్రియుడవు సత్యమే తప్ప అబద్ధం ఏనాడూ చెప్పని మనిషివి. నీకు సత్యమైన సద్గురువు సత్సంగీయుల రూపంలో దొరుకుతాడు. నీ నావను దాటించి తీరం చేరుస్తాడు" అన్నాడు దాతాదయాళుని కృప, మీ దయవల్ల సత్యమైన నామం యొక్క చిరునామా నాకు మీద్వారానే తెలిసింది. నా రూపం మీలో ప్రకటించి మీమీ పనులు నెరవేరుస్తుందని విన్నాను. కానీ ఆ వచ్చింది నేనుకాను. దీనివల్ల నాకు స్పష్టంగా అవగతమైంది ఏమిటంటే నాలో ఇంతకు ముందు ప్రగటమైన ప్రకాశం, శబ్దం, గురురూపం, దేవీ దేవతా విచారాలు ఇవన్నీ నిజానికి ఉండవు. మనసురూపాలేనని. దేనివల్ల మనిషి రాకపోకలు అంటే జనన మరణాలు సమాప్త మవుతాయో అదే అసలైన నామం. ఇలాంటి నామం స్వీకరించడానికి, సాధనచేయడానికీ, తరించడానికీ అర్హులు కేవలం సాధువులు, సంతులు. నేను నా సంస్థ పేరు మానవతా మందిరం అని పెట్టాను. ఎందుకంటే ఎప్పటివరకైతే మనిషి నిజమైన మానవుడు కాలేడో అంతవరకు నామం లభించదు. నామంలభించాలంటే అతని ఆచరణ సరైనది కావాలి, బ్రతకటం నేర్వాలి, తన మనసు తన వశంలో ఉండాలి. అప్పుడే అలాంటి వ్యక్తికి అసలైన, సత్యమైన నామం లభిస్తుంది. నా నోటినుండి వెలువడుతున్న ఈ జ్ఞానమే, ఈ వచనాలే నేనిచ్చే నామదానం. ఇళ్ళలో కూర్చుని నామాన్ని జపించుమని నేను చెప్పను. దీనిని ఖండించనుకూడా ! ఎందుకంటే సాధనలో ప్రారంభదశలో ఉన్న వారికి నామజపం అవసరం. మొదటి తరగతి చదువుతున్న వారికి ఇదే సరైన తొలిపాఠం. నేను పైపై శిఖరాలను అధిరోహించాను. ఉన్నత స్థానం చేరుకున్నాను. ఇక ఇప్పుడు బాలశిక్ష విద్యార్థులకు అ ఆ ఇ ఈ లు నేర్పటం నాకు చేతకాదు.

కబీర్‌సాహెబ్ ప్రతిచోటా సారశబ్దం లేదా సారనామా లను వర్ణించాడు. ఘంట, శంఖము, ఓంకారధ్వని, రారంగ్, సారంగ్, బీన్ వినేవాడిని. అది ఏమిటి మరి? అది సారశబ్దం కాదు. ఒకవేళ అది సారశబ్దమే అయితే నేను ఇంటికి వచ్చి కాముకుడినవుతానా? కోపంనాదరికి చేరగలుగుతుందా? కొందరి అంతరంలో నా రూపం దర్శనమై, వారికి కావలసిన సాయం చేసిందని విన్న తరువాత నాకొక విషయం బోధపడింది. నేను స్వయంగావారి వద్దకు, వారిలోకి, వారి అంతర్యంలోకి వెళ్ళలేదు కాబట్టి నాకు సాయపడి, దర్శనమిచ్చిన రాముడు, కృష్ణుడు, దాతాదయాళుడు మొదలైనవారి రూపాలు కూడా మాయేనని నాకు అవగతమైంది. సత్యమైన నానుమున్నచోట మాయ, బ్రహ్మ ఉండదు. బ్రహ్మ మంటే అర్థమేమిటి? బ్రహ అంటే పెరగటం, వ్యాపించటం, మ అంటే మననం చేయటం; ప్రకాశం ప్రతిచోటా వ్యాపించి ఉంది. వ్యాపించటమే ప్రకాశం లక్షణం. ప్రకాశమే బ్రహ్మ. ఈజ్ఞానం కలుగగానే నాకు 'సారశబ్దం' అంటే ఏమిటో తెలిసింది. ఇప్పుడు నేను అభ్యాసం చేస్తే నా ఎదుట ఏ రూపమూ కనిపించదు. కేవలం ప్రకాశ దర్శనం, శబ్ద శ్రవణం మాత్రమే అవుతుంది. ప్రకాశం కనిపిస్తుంది. శబ్దం వినిపిస్తుంది. ఇక్కడ ఒక సూక్ష్మమైన అంశం గమనించండి. ప్రకాశం, శబ్దం వేరువేరు వస్తువులు. ప్రకాశాన్ని దర్శించే వస్తువు ఒకటి. శబ్దాన్ని వినే వస్తువు మరొకటి. రెండూ ఒకటే కాదు. ప్రకాశాన్ని చూసేదీ, శబ్దాన్ని వినేదీ ఏవస్తువు అయితే ఉందోదాన్ని అన్వేషిస్తాను. నాకు సారశబ్దం దొరికిపోతుంది. సారశబ్దం ఏమిటి? అక్కడ నేనులేను. నీవులేవు. గురువులేడు, శిష్యుడులేడు. ఇది సంతు మహాత్ముల అన్వేషణ యొక్క సాధనా ఫలితం, పరిణామం, సారాంశం.

'చేత్ మహీనా'లో స్వామీజీ అన్ని స్థాయిలూ దర్శింప చేస్తూ చివరిలో ఇలా అన్నారు, "నహీఁ వహాఁ సత్‌నామ్, ననామ్ అనామీ'.

మనం పరమాత్మని రూపంలో రూపంగా అంశలో అంశగా మారాలను కుంటే ఏంచేయాలి? ఆయన సన్నిధికి ఎలా వెళ్ళాలి? ఎక్కడికి వెళ్ళాలి? ఎక్కడైతే సత్‌లేదు, నామంలేదు, నువ్వులేదు, నేనులేనో, ఆ చోటికి వెళ్ళాలి. మీరంతా సాంసారిక సుఖాలకోసం పాకులాడుతుంటారు. కోరికలకు బానిసలవు తారు. గురువు ఏమీ చేయడు. నీకు, నాకు ఏదిలభించినా అది కర్మ ఫలితమే! రెండు మూడు సంవత్సరాలుగా రోగగ్రస్తుడై ఉండి కూడా తన వ్యాధిని తను

నయంచేసుకోలేని గురువు నీ రోగాల్ని తగ్గిస్తాడని ఎలానీవు ఆశపడతావు? చాలామంది నామం స్వీకరించడానికి అనర్హులు. అందుకే నేను ఎవ్వరికీ నామం ఉపదేశించను. ముందుగా నీ మనస్సును నీ వశంలోకి తెచ్చుకో. మనసును అదుపుచేయి. నీ మనసునీ అదుపులో లేనంతవరకు లక్షవిధాలుగా ప్రయత్నించినా నీవు నామాన్ని జపించలేవు. విషయభోగాలను నిలుపుచెయ్యి. మీలో కొందరికి యాభై, యాభై, అరవై, అరవై సంవత్సరాలొచ్చాయి. మీ పిల్లలు పెద్ద వాళ్ళయ్యారు. ఇంకా మీరు విషయభోగాలను వర్జించరు. ఇక శాంతి కావాలను కుంటే ఎలా దొరుకుతుంది? దొరకదుగాక దొరకదు. సర్వసాధారణ జనంకోసం నామ స్మరణ నిర్దేశించలేదు, వారికి మానవత యొక్క శిక్షణ, బోధనలు నిర్దే శించారు. ముందుగా మానవత్వాన్ని అలవరుచుకుని నీలోని దానవగుణాల్ని నిశ్శేషంగా తొలగించుకొని నిజమైన మనిషివి కావాలి. 25 ఏళ్ళవయసు వరకు ఋషులు బ్రహ్మచర్యాన్ని పాటించుమని బోధించారు. ఎందుకు? నలభై చుక్కల రక్తంతో ఒక్కచుక్క ఓజస్సు తయారవుతుంది. నలభై ఓజస్సు చుక్కలతో ఒక్కచుక్క వీర్యం తయారవుతుంది. చిన్నవయసులో వీర్యం నష్ట పరుచు కున్నవాళ్ళకి అశాంతి తప్పదు. అశాంతికీ, అరోగ్యం చెడిపోవడానికీ ఎన్నో కారణాలున్నాయి. విషయవాసనల పట్ల ఆసక్తి ఉండటం ముఖ్యమైన కారణం రెండవది ఆర్థిక ఇబ్బందులు ధనాభావం. మూడవది ఎవరి వల్లనైనా అనుచిత వత్తిడి, నాలుగవది అజ్ఞానం. "నీ చరిత్రను నీవు ఉత్తమంగా తీర్చి దిద్దుకో" అని అందుకే నేను పదే పదే చెబుతుంటాను. పిల్లలు సత్యవర్తనులై, సజ్జనులై వుండేలా చూడటం తల్లి దండ్రుల మొదటి బాధ్యత. నేను నా కొడుకుకు నామదానమీయలేదు కానీ అతనికి మంచి చరిత్ర మంచిపేరు, ఉండేలా అతన్ని తీర్చిదిద్దాను. ప్రస్తుతం అతను నిజాయితీ పరుడైన ఒక పెద్ద ఆఫీసరు. కూర్చుని రాధాస్వామి రాధాస్వామి అని జపించమని ఎప్పుడూ నేను అతనికి చెప్పలేదు ముందు మనిషివికావాలి నా దుఃఖాలకు కారణం ఏమిటి? చిన్న వయస్సులో జరిగిన వివాహం నా అశాంతికి కారణమైంది నా తండ్రి కఠినాత్ముడు కొంచెం తప్పుచేస్తే తీవ్రంగా దండించేవాడు. నేను చాలా వరకు సహించేవాడిని. ఈ బాధల కారణంగానే నా మనసు భగవంతుని వైపుకు మళ్ళింది. బాధలే భగవంతుని శరణులోకి వెళ్ళడానికి కారకాలవుతాయి. నా జీవనం సఫలమైంది. గురువు గారి సత్సంగానికి వెళ్ళి, ఆయన మాటల్ని శ్రద్ధగా విని, అర్థంచేసుకో. ఆపైన ఆచరించు. ప్రాపంచికులు సత్పురుషుని, సద్గురువుని అర్థంచేసుకోలేదు.

వాళ్ళు మోసాల మాటల వలల్లో చిక్కుకుని వున్నారు, సుఖ్‌మని సాహిబ్‌లో స్పష్టంగా రాశారు.

"జివ్హా ఏక్ అస్తుత్ అనేక్-సత్పురుష్ హైపూర్ణ వివేక్"

వివేకం ఎప్పుడు దొరుకుతుంది? నీవు ఎవరైనా సంత్ మహాత్ముని సత్సంగానికి వెళ్ళి, ఆయన్ని సేవించినపుడు వివేకం దొరుకుతుంది. సేవంటే ఏమిటి? ఎలాంటి సేవచేయాలి? లోకులనుకుంటారు. గురువుకి డబ్బు లివ్వటం బంగారం ఇవ్వడం సేవఅనికానీ ఇది పొరపాటు. ఒకవేళ ధనం ఇవ్వటం వలన ఎవరైనా సత్‌లోకం చేరుకునేలా అయితే ప్రపంచంలోని ధనవంతులు టాటాలూ, బిర్లాలు డబ్బులు వెదజల్లి అక్కడికి చేరుకుంటారు. కానీ ధనం వలన ముక్తి లభించదు. గురువును సేవించవలసి ఉంటుంది. కానీ ప్రాపంచికులు సేవ అనేమాటకు సరైన అర్ధం తెలుసుకోలేకపోయారు. వారికి అర్థమైందొక్కటే. బాబాఫకీరో, మరొకరోవస్తే ఆయనకి ५,६ రకాల కూరగాయలు వండి, మిఠాయీ లతో తినిపించాలి. కొత్తబట్టలు తొడిగించాలి బనియన్లివ్వాలి. పైసలివ్వాలి. ఇదే గురుసేవ అని భ్రమిస్తే తప్పు. నీవు ఏది ఇస్తే అది లభిస్తుంది. ఇందులో అనుమానంలేదు, సందేహంలేదు. కానీ ఇది ప్రాపంచిక వ్యవహారం, దీనికే పరమార్థానికీ ఏ సంబంధమూలేదు. మందిరంలో నాలుగు గదులు కట్టించినంత మాత్రాన నీవు సత్యలోకానికి చేరుకుంటావా? గురువుకు నీవు చేయగల సేవ ఏదంటే.... "దర్శన్ కరే పుని బచన్ సునే, సున్ సున్ కర్ మన్‌మే గునే గున్ గునలే తిస్ సారా, కాఢ్‌సార్ తిస్ కరే ఆహారా కర్ ఆహార్ పుష్ట్ బలవా బాలం, జగ్ భవ్ భయ్ సబ్ గయీ గంవాయీ"

ఇదీ గురుసేవ దర్శనం చేసుకుని మళ్ళీ మళ్ళీ గురువచనాలని విను. విని మనసులో వాటిని మళ్ళీమళ్ళీ తలచుకో. తలచుకుని అందులోని పూర్తసారాన్ని గ్రహించుకో. గ్రహించిన సారాన్నే నీ ఆహారంగా, నీకు కావలసినశక్తిగా మార్చుకో, ఆ శక్తి వివేకంగా, జ్ఞానంగా మారి నీ మనసుని, పరిపుష్టం చేస్తుంది. జగంలో భయాలన్నీ తొలగిపోయి గురు వచన శ్రవణం, గురు రూప దర్శనం ముఖ్యపడతాయి. ఇదే అసలైన గురుసేవ.

ఇక గురువుకి బట్టలూ, డబ్బులూ ఇవ్వటం ఒక శిష్టాచారం. ఎవరినైనా కలుసుకోడానికి వెళ్తే ఖాళీ చేతులతో వెళ్ళం. వెళ్ళకూడదు కూడా! ఇక గురు

దర్బారుకైతే అసలే వెళ్ళకూడదు (రిక్తహస్తాలతో) మన ప్రాచీన సభ్యత. నాగరికతను ఒక్కసారి పరిశీలిద్దాం. ఋషులు, మునులు రాజసభలకు వెళ్ళినప్పుడు రిక్తహస్తాలతో వెళ్ళేవారుకాదు. వాళ్ళ దగ్గర డబ్బు నిలవవుండదు గనుక ఏపండునో, పువ్వునో, యజ్ఞపు సమిధనో తీసుకువెళ్ళేవారు. అవీ లభ్యం కాకుంటే యజ్ఞోపవీతపు దారాన్నైనా తీసుకువెళ్ళే వాళ్ళు, సంతులు చాలా సత్యవంతులు పవిత్ర హృదయులు. సత్యమైన సంతుల దర్శనం చేసుకోవాలంటే 6నెలలు, లేదా సంవత్సరం వయసున్న పసి పిల్లల దర్శనం చేసుకోనండి. ఆ పసి పిల్లవాడి మనసు దశ ఎలా వుంటుందో సంత్ మహాత్ముని మనసు దశ కూడా అదే విధంగా ఉంటుంది. వారికి ఎవరితోనూ విరోధాలూ, రాగద్వేషాలూ వుండవు, పసి పిల్లవాడు భగవంతుని ఎరుగడు, రాముని తల్చుకోడు, కృష్ణుని తల్చుకోడు. ఇప్పుడు నేనుకూడా ఎవరినీ తలంచుకోను. ఏ నామాన్నీ జపించను. నామమే నన్ను జపిస్తుంది.

మాలా ఫేరూఁ నహరి భజూఁ, ముఖ్ సేకహూఁ నరామ్ ।
మేరా రాం ముఝే జపే, తబ్ పావూఁ విశ్రామ్ ॥

నేను కూడా మొదట్లో నామం జపించేవాణ్ణి. కానీ అప్పుడు నేను భ్రమలో వున్నాను. నా రాముడే నన్ను ప్రతిక్షణం జపిస్తాడని నాకు అప్పట్లో తెలియదు. రాముడు నన్ను ఎట్లా జపిస్తాడు ? రాముడంటే ప్రకాశం, శబ్దం. అది ప్రతిక్షణం నా అంతరంలో ఉంటుంది. అంత్య సమయం వరకూ వుంటుంది. అది ప్రతిక్షణం నన్ను జపిస్తూనాతో ఉంటుంది కానీ నాకు దీనివిషయం తెలిసేది కాదు. దీని సత్యమైన జ్ఞానం, అసలైన జ్ఞానం బయటి గురువు ఇస్తాడు.

సహస్రదళ కమలం, త్రికుటి. సున్న్, మహాసున్న్, భఁవర్ గుఫా ఇవన్నీ ఏమిటి? ఎటు వంటివి? నీ మనసు ఏ విధంగా ఉందో అదేవిధమైన దృశ్యాలు నీకు నీ అంతరంలో కనిపిస్తాయి నీలో వున్న సంస్కార విచారాలే అంతరంలో దర్పణం పడతాయి. అందుకే అర్థంచేసుకుని సరైన అవగాహనతో వివేకంతో అభ్యాసంచెయ్యి. ఈ అభ్యాసం ప్రతి ఒక్కరికీ నిర్దేశించింది కాదు. ప్రతి ఒక్కరి భాగ్యంలో, అదృష్టంలో అభ్యాస విధానం వుండదు. అందరూ అభ్యాసం చెయ్యజాలరు. పిల్లల్ని ప్రయోజకులుగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దమని నేను తల్లులకి పదే పదే చెబుతుంటాను. ఇంకెవరి వల్లా ఈ పనిని నెరవేర్చటం కాదు..

ఇంకెవ్వరూ వారిని గొప్పవారిగా మలచజాలరు. పిల్లవాడు గర్భంలోకి ప్రవేశించాక తల్లి ఆలోచనలు, విచారాలు అతని మెదడులోకి ప్రవేశిస్తాయి. తల్లి ఏయే విధంగా ఆలోచిస్తే పిల్లవాడు ఆయా విధంగానే తయారవుతాడు. దీనికి చరిత్రలో ఎన్నో సాక్ష్యాలు లభిస్తాయి. నా సత్సంగానికి వచ్చిన మహిళలకు ఏమైనా సందేశం ఇక్కడి నుండి గ్రహించి లాభం పొందుమని చెబుతుంటాను. మీ దగ్గర్లో గంగానది ప్రవహిస్తున్నది. గంగానదిలో స్నానం చేయలేక పోయినా కనీసం ఒడ్డున కూర్చుని చల్లని గాలైనా పీల్చుకోండి. నీ అంతరంలోని సంస్కారాలనే పిల్లవాడు గ్రహిస్తాడు ఒకసారి బాద్‌షా హుమాయూన్ శత్రుభయంతో అడవిలో దాక్కున్నాడు. ఆయన భార్య గర్భవతి. ఆమె అడవిలో వున్నపుడు ఒక రోజు నేలపై ఒక బొమ్మను గీయటం చూసిన హుమాయూన్ అడిగాడు. "బేగం! ఏపు ఏం బొమ్మ చిత్రిస్తునావు" అని- "మన ఇంట్లో జన్మించే పుత్రుడు ఈ ప్రాంతాలన్నింటికీ రాజు కావాలని నా కోరిక" అంటూ మళ్ళీ భరతభూమి పటంపై రేఖలు గీయసాగిందామె. ఆమె కొడుకు అక్బర్ ఆమె గీసిన ప్రాంతాలన్నిటినీ గెలిచి మహాసామ్రాట్టు అయ్యాడు.

మీకు నా జీవితంలోని సంఘటనల్ని కూడా ఉదహరిస్తాను. నేనొక సిపాయి కొడుకును. నా తల్లిదండ్రుల వివాహం జరిగిన పన్నెండు సంవత్సరాల వరకు వారికి సంతానం కలుగలేదు. నేనే వారితొలి సంతానాన్ని. నాకు ఇప్పటికే బాగా జ్ఞాపకం ఉంది, మా అమ్మ చెబుతుండేది, పుత్రా! రైల్వే స్టేషన్ మాస్టర్ల ఠాంఠాటోపటం చూసి నేను మనసులో అనుకునే దాన్ని. నాకు కొడుకుపుడితే ఇలా అందాలొప్పే స్టేషన్ మాస్టర్ కావాలని కోరుకున్నాను" ... అని. ఆమె కోరిక ఫలితంగా నేను స్టేషన్ మాస్టర్ని అయ్యాను. నాతమ్ముడు రైల్వే ట్రాఫిక్ మేనేజర్ ఆయి రైళ్ళలో తిరిగాడు. పైస్థాయి మాటలు మీకు అర్థం కావు. అసలు విషయం సూటిగా చెబుతాను, రాష్ట్రాల్ని, దేశాల్ని తయారుచేసేవారు నాయకులు కాదు తల్లులే, మంచి సంతానాన్ని కనండి. అభిమన్యుడు తల్లి గర్భంలో చక్రవ్యూహం బేదించటం నేర్చుకున్నాడు. తల్లి భావాలకను గుణంగా నేను స్టేషన్ మాస్టర్‌నయ్యాను. నాతమ్ముడు ట్రాఫిక్ మేనేజర్ అయ్యాడు. ఇవన్నీ సాధ్యపడినప్పుడు మిగతా అందరి పిల్లలపై తల్లిదండ్రుల ఆలోచనా ప్రభావం ఎందుకు పడదు? తప్పకుండా పడుతుంది. సంతానాన్ని సంతానం దృష్టితో, సత్సంతానం కలగాలనే కోరికతో నేను ఒక్కకొడుకును పొందాను.

లేకుంటే నేను కూడా మీలాగే దోషిని అయ్యేవాడిని. నేను కూడా అయాచిత సంతానాన్ని పొందాను. కానీ నాకు ఆ సమయంలో జ్ఞానంలేదు. భగవంతుని దయవల్ల నా అయాచిత సంతానం మరణించింది. పిల్లవాడు గర్భంలో వున్నప్పుడు తల్లులు మంచి ఆలోచనలు పెట్టుకోవాలి. నేను మహిళల్ని ఆచార్యులుగా, గురువులుగా నియమిస్తున్నాను, ఎందుకంటే మహిళలే మహిళలకు మంచి శిక్షణ ఇవ్వగలుగుతారు. సంతుల పాదాలు వత్తుతూ తిరిగేందుకు నేను పూర్తిగా వ్యతిరేకిని, స్త్రీ పురుషులు ఎలాంటి ఆలోచనలు పెట్టుకుంటే అలాంటి పిల్లలే పుడతారు గర్భవతి నివసించే గదిలో సుందరమైన పిల్లల చిత్రాల్ని వేలాడ దీయాలి. వాటిని చూసిన ప్రభవంతో సుందరమైన సంతానం కలుగుతుంది. అందమైన ఆ బొమ్మని చూసి మనసు ఆహ్లాదకరంగా అయి ఆలోచనా, విచారాలు గర్భంలోని పిల్లవాడిపై ప్రసరిస్తాయి. వార్తా పత్రికలో ఒక సమాచారం చదివాను. వినండి ఒక ఆంగ్లేయుని ఇంట్లో పిల్లవాడు జన్మించాడు. వాడి కనుముక్కుతీరు, శరీరఛాయ తల్లిదండ్రుల్లా లేదు. పూర్తిగా వ్యతిరేకంగా వాడి ఆకృతి నీగ్రోలా వుంది. ఆ పిల్లవాడు తన సంతానం కాదని, తన భార్యకి కలిగిన అక్రమ సంతానమేమోనని అనుమానంతో కోర్టులో కేసువేశాడా ఇంగ్లీషాయన. జడ్జి రక్తపరీక్షకు పంపిస్తే ఆపిల్లవాడిరక్తం తండ్రిరక్తం ఒక్కటేనని తేలింది. ఏం నిర్ణయించాలో తెలియని జడ్జి సందేహంలో పడిపోయాడు. కానీ ఆతనికి వెంటనే ఏదోస్ఫురించి ఆ భార్యా భర్తలతో వాళ్ళింటికి వెళ్ళాడు. ఆ మహిళ గర్భవతిగా వున్నప్పుడు ఎక్కువగా గడిపిన ఆమెగదిలోకి వెళ్ళాడు. ఆ గదిలో గోడపై ఒక నీగ్రో ఫోటో వుంది. ఆమె లేస్తునా, కూర్చుంటున్నా ప్రతి క్షణం గోడపైవున్న ఫోటోపైకే ఆమె దృష్టిమళ్ళేది. ఆ కారణంగానే గర్భంలోని పిల్లవాడికి ఆ ఫోటోలోని నీగ్రో పోలికలే పూర్తిగా వచ్చాయి. ఈ విషయం గమనించిన జడ్జిగారు ఆ దంపతులకు అసలు సంగతి చెప్పి వారి సమస్యని పరిష్కరించారు.

ఎవరి విషయమో ఎందుకు? నేను నాస్వవిషయం మీకు వివరిస్తాను. మీరు చూసే ఉంటారు నా కూతుళ్ళు తెల్లని శరీరఛాయతో వున్నారు కానీ నా కొడుకు పదమ్ ఛామన ఛాయలో వుంటాడు. దీనికి ప్రత్యేక కారణం ఉంది. నేను పనిచేసే ఆఫీసులో 'కాలు' అనే నల్లని మేనివర్ణంతో ఒక చప్రాసీ వుండేవాడు,

ఒక రోజు నేను ఆతన్ని ఏదో ఒకపని మీద మా ఇంటికి పంపించాను. వాడు ఇంటికిచేరిన సమయంలోనే నా భార్య ఋతుస్నానం చేసి బయటకి వచ్చింది. ఆమె కాలును చూస్తూ మరోగదిలోకి వెళ్ళిపోయింది. ఆ తరువాత నా భార్యకు మళ్ళీ ఋతుక్రమం రాలేదు. పిల్లవాడుగర్భంలో కొచ్చాడు, 'కాలు'ని చూసిన ప్రభావంవల్ల నా కొడుకు, పదమ్ చామనఛాయలో వున్నాడు.

నా సత్సంగానికి రమ్మని ఎవరినీ పిలవటంలేదు. మీ ఇష్టమైతే రండి, లేకుంటే లేదు. మీకు నచ్చితే నా పుస్తకాలు చదవండి లేకుంటే మానేయండి. ఎందరో నావంటి ఫకీర్లు లోకంలోకి వచ్చారు, పోయారు. ప్రపంచం మారలేదు. సత్సంగ శ్రవణం తమ అదృష్టంలో వున్నవారు సత్సంగానికి వస్తారు, వింటారు ఆచరిస్తారు, తమ జీవనం సార్ధకం చేసుకుంటారు: భాగ్యంలోలేని వాళ్ళు రారు, వచ్చినా శ్రద్ధగావినరు. విన్నా ఆచరించరు. అది వారి వారి ఇష్టం, ఖర్మఫలం.

బాబా ఖులా పంచ్ రంగ్ కా బహు కరత్ దలాలీ
జాకే హాథ్‌వివేక్ హై కరిదేత సవాయీ

నీవు లక్షప్రయత్నించు, లక్షసార్లు నీ మనసులోని విచారాలు, ఆలోచనలు నిశ్చలంగా వుంటేనే ఏదైనా ఫలిస్తుంది. లేకుంటే నామాన్ని జపించు. ఈ నామమే నిన్ను తినేస్తుంది. అంటే నిన్ను, నీసమస్యల్ని మరింత జటిలంలో పడవేస్తుంది.

నీవు నామం జపిస్తూ స్మరణ, ధ్యానం చేయటం వల్ల నీ సంకల్పశక్తి పెరుగుతుంది. సంకల్పశక్తి పెరిగినవారి పనులు సులువుగా నెరవేరుతాయి. బాబా ఘనత ధ్యానించిన నీకు దక్కుతుంది గానీ నీవుస్మరించిన, ధ్యానించిన మూర్తికి కాదు. బాబా ఫకీర్‌కు కాదు, కానీ నీకు ఆమాట అర్థంకాదు. నీ ధ్యానం ఫలించి, నీ స్మరణపని నెరవేరిందని అనుకోక బాబాఫకీరే నీ పని నెరవేర్చాడని భ్రమిస్తావు. నీ మానసిక విచారాలు, ఆలోచలు, సంకల్పాలే అన్ని విజయాలకి కారణం. మనసు స్థిరపడితే చంచలత దూరం అవుతుంది. నా మనసు అత్యంత చంచలంగా ఉండేది. దాతా నాచేతికి తంబూరా ఇచ్చి, నాలుగు తీగెలను శ్రుతి చేయటం నేర్పించాడు. దీని వల్ల నా మనసు ఒకచోట కేంద్రీకృతం కావాలని, స్థిరం కావాలని ఆయన అభిప్రాయం. గురువు సదాశిష్యుని ప్రకృతి పరిశీలించి

అతని ఆంతర్యపు స్థితిని పరిశీలించి దానికి అనుగుణంగానే చికిత్స చేస్తాడు. ఎలా ప్రవర్తించాలో, ఏం చేయాలో ఎలా ముందుకు సాగిపోవాలో చెబుతాడు. అందుకే తన మనస్థితిని దాచకుండా గురువుకు పూర్తిగా చెప్పటం శిష్యుని కర్తవ్యం.

"పాప్ పున్న్ పలరా భయే, సురత్ భయీ డాండీ
జ్ఞాన్ దుసేరీ డారీ కే పూరా కరు ఆయీ"

పాప పుణ్యాలు రెండూ ఒక త్రాసుకున్న తూచే పళ్ళాలతో పోల్చవచ్చు. ఎక్కువ తక్కువల్ని సూచించే సూచికతో సురత్‌ని పోల్చవచ్చు. ఈ రెంటినీ సమానం చేయాలంటే జ్ఞానం కావాలి. పాప పుణ్యాలు ఏమిటి? నీ మనసులోని ఆలోచనా, విచారాలే పాప పుణ్యాలు. నీవు ఒక వస్తువును 'పాపం' అని భావిస్తే దాని ప్రభావంలో అది పాపమే అని నిర్ధారితమవుంది. పుణ్యం అని నీవు దేనినైనా భావిస్తే అది పుణ్యం అవుతుంది. పాపపుణ్యాలు కాలగతితో మారుతుంటాయి. పూర్వకాలంలో హిందువుల్లో పాలించే ఒక రాజుండేవాడు. ప్రజలంతా అతన్నే దైవంగా భావించేవారు, అతన్నే తల్లి, దండ్రి, దైవం అనుకునే వారు. రాజా మాతా పితాచైవ రాజాహిత్ కరోన్నృణాం అనేవారు. రాజుని గౌరవించేవాళ్ళు అతని ఆజ్ఞ శిరసావహించటం పుణ్యకార్యంగా భావించి ఆజ్ఞ పాటించకుంటే పాపంగా పరిగణించే వారు. కానీ నేడు పరిస్థితులు ఎలా ఉన్నాయి? రాజులు అంటే ఏలికలు నేటి ప్రధాన మంత్రులే. వారిని గౌరవించటం మాటేమోగానీ వారి దిష్టి బొమ్మలు చేసి తగలబెడుతున్నారు. కొడుతున్నారు.

మనిషికి అంత్య సమయం ఆసన్నమైనప్పుడు మనసు అతనితోనే వుంటుంది. జీవనంలో అతను చేసిన ముఖ్యమైన పనులన్నీ కళ్ళెదుట తిరుగుతుంటాయి. వ్యక్తుల ముఖాలు, రూపాలు, విచారాలు అన్నీ తలపుకొస్తాయి. జీవించివుండగానే ఇదంతా మాయ అనేజ్ఞానం అయినమనిషి. ఈ రూపాలవైపు, ముఖాల వైపుకు ఆకర్షింపబడడు. ఎందుకంటే అతనికి గురుజ్ఞానం ఎదుటకొస్తుంది. యమభటులు దరికి రావటానికి సాహసించక పారిపోతారు.

'సంత్ చలే సత్‌లోక్‌కో ఛోడా సంసారీ'

సత్‌లోకాన్ని విడిచి, సంసారాన్ని విడిచి సంతులు అంతర్ముఖులై, ఊర్ధ్వముఖులై పైకి వెళ్తారు. ఈ ప్రపంచాన్ని విడిచి అందరూ పోవలసిందే!

సంసారం అంటే ఏమిటి సం అంటే సమానమని అర్థం. సారం అంటే మన అంతరంలో, మస్తిష్కంలో ఉన్న అసలు వస్తువుయొక్క సారం. సారం నేనూ నీవూ . . . నీవు ఎవరు? నీలోపల ప్రకాశాన్ని చూస్తూ, శబ్దాన్ని ఏ వస్తువైతే వింటున్నదో అది సారం. దాని ఎదురుగా వచ్చే మిగతావి సంసారం. ఎప్పటి వరకు నీ సంసారం, విడవరో అప్పటి వరకు వ్యక్తి కాలం, మాయల వలనుండి బయట పడలేదు. నా అంతిమదశ ఎలావుంటుందో నాకు తెలియదు. నేను దీని రహస్యం అర్థం చేసుకున్నందుకు సంతోషిస్తున్నాను. ఇప్పుడు నేను సత్సంగం చేస్తున్నాను. మీరు వింటున్నారు, ఇది కూడా మాయే! నేను సంసారపువలలో చిక్కుకోలేదు. జీవనం ఉండేంతవరకు నీవు సంసారం నుండి, మాయ నుండి తప్పించుకోలేవు సంసారం నుండి, ప్రపంచం నుండి పారిపోయి ఎక్కడికి వెళ్తావు? మనస్సు ఎప్పటి వరకైతే ఉంటుందో, అది ఏదో ఒకటి ఆలోచిస్తునే వుంటుంది. కానీ దీని రూపాన్ని అర్థం చేసుకుని మాయామోహాల్లో చిక్కుకోక పోవడమే సారం యొక్క రహస్యం. ఇదే జీవన్ముక్తి అవస్థ. ఇదే అన్ని ధర్మాల సారం.

కుందన్ భయే దర్బార్‌మే, ప్రభు నజర్ గుజారీ
కహే కబీర్ బైఠో సహీ, సభ్ లెపటం హమారీ
కాల్ కలప్ వ్యాపే నహీం, ఇహై నఫా తుమ్హారీ

కబీర్ అంటున్నాడు, సోదరా! నా ప్రబోధాన్ని విశ్వసించు "కాల కల్మలు వ్యాపించవు! ఇదే లాభం" కాలం అంటే సమయం. సమయం యొక్క ప్రభావం నిన్ను బంధించదు. నిన్ను తరింపచేస్తుంది. నేను మీకు చాలా బోధపరిచాను. ఏ భాగం విడువలేదు ఈనాటి వరకు నేను జీవితంలో నేర్చుకున్నవి మీకు చెప్పాను. నేను మీకు శుభభావన లిస్తాను. ఏ కోరికతో మీరు ఇక్కడికి వచ్చారో అది పూర్తి కావాలని కోరుతున్నాను.

" అందరికీ రాధాస్వామి "

# గురు స్వరూపం

## సత్సంగం

**8-4-1979 : మానవతా మందిరం**

హోషియార్‌పూర్

సాధో గురు తా రూప్ లఖాఊం

జో కోయీ ఆవే మేరీ సభామే, గురుకా రూప్ లఖావూం ।
సత్ రజ్ తమ్ కీ హద్ సే బాహర్, గురుమూరతి దరసావూం ॥

నిర్గుణ సగుణ దేహ నహిం జాకే, అద్భుత్ భేద్ జతావూం ।
హాడ్ మాంస్ నాడీ నహిం జాకే, వాకే రూప్ న నావూం ॥

సబ్‌కా సబ్‌మే సబ్‌సే న్యారా, పరమ్ విచిత్ర జతావూం ।
రూప అరూప స్వరూప అనూపా నిరాకార్ ఠహరావూం ॥

రాధాస్వామి చరణ బలిహారీ, పల్‌పల్ గురు గుణ్ గావూం ॥

రాధాస్వామి !

ఈ శబ్దం దాతా దయాళ్ మహర్షి శివబ్రత్‌లాల్‌జీ మహరాజ్‌చే విరచిత మైంది. "ఓ ఫకీర్ ! నీవు గురు రూపాన్ని దర్శించావా ? ఒకవేళ దర్శిస్తే నీకేం లభించింది" అని నన్ను నేను ప్రశ్నించుకుంటాను.

నేను హిందువుని గనుక ఈశ్వరుడు, పరమేశ్వరుడు, బ్రహ్మ, పరబ్రహ్మ అందరినీ నమ్ముతూ మొక్కేవాడిని. సంత్ మతం అన్ని మతాలను, ధర్మాలను ఖండన చేస్తూ ఈ ఈశ్వరుడు, పరమేశ్వరుడు, దేవీ దేవతలు, దేవుళ్ళు లేరు. ఎవరైనా వుంటే అది కేవలం ఒక్క గురువు మాత్రమే అని చెప్పటం నేను సంతుమతంలోకి వచ్చిన కొత్తలో గమనించాను "ఈ విషయాన్ని హృదయ పూర్వకంగానే నీవు విశ్వసిస్తున్నావా లేక సంత్ మతంలో చేరినందున నీ పరువు నిలబెట్టుకోడానికో లేక చూపరుల కోసమో ఒప్పుకుంటున్నావా ? మనస్ఫూర్తిగా

విశ్వసిస్తే ఫర్వాలేదు కానీ కేవలం పరువు కాపాడుకోడానికో, లోకుల కోసమో ఒప్పుకుంటే నీవు దోషివి" అని నన్ను నేను హెచ్చరించుకొంటూ ఉంటాను. పరువుకోసమే కొందరు వాస్తవాన్ని తెలిసి కూడా చెప్పరు. ఉదాహరణకి నీవు హిందువువో, సిక్కువో అనుకుందాం. ఈ రీతి-రివాజులు, ఆనవాయితీలు అన్నీ ఆడంబరాలనీ, వాస్తవాలు కావనీ నీకు తెలిసినా బంధుమిత్రులు ఏమైనా అనుకుంటారేమో నిన్ను విమర్శిస్తారేమో నన్న భయంతో రీతి-రివాజులనీ, ఆనవాయితీలనీ పాటిస్తావు. చాలామంది లోకనిందకు వెరచి ఆనవాయితీలని విడువక పాటిస్తారు. ఇదే విధంగా మనం ఎవరైనా గురువుకి శిష్యులం అయ్యాక మన మనస్సులో ఎన్ని భ్రమలున్నా, గురువుతో భ్రమలనుదూరం చేయించడానికి ప్రయత్నించం. లోకనిందకు, ఎవరేమనుకుంటారోననే సంశయానికిలోనై శిష్యులుగా వుంటామే తప్ప అన్వేషణ కొనసాగించము.

నా జీవనమంతా అన్వేషణలోనే గడిచింది. గురువుస్థాయి ఉన్నతంగా ఎందుకు ఉందో మీకు చెప్పాలనుకుంటున్నాను. బయటి గురువుది ఒకస్థాయి. బయటి గురువు ఏం చేస్తాడు ? వేరే వాళ్ళ సంగతి నాకు తెలియదుగానీ, నా విషయంలో జరిగిన వాస్తవాన్ని మీకు చెబుతాను. నా గురువు నాతో వ్యవహరించిన తీరు, నడిపించిన మార్గం మీకు వివరిస్తాను.

చిన్నతనంలో మనం రామునీ, గురువునీ అన్వేషించామా ? లేదు. చిన్నపిల్లవాడికి గురువంటే ఏమిటో తెలియదు. రాముడంటే ఎవరో ఎందుకు పూజించాలో అంతకన్నా తెలియదు. తనెవరో కూడా వాడెరుగడు. ఆకలి అనిపిస్తే తిండి కోసం ఏడుస్తాడు. మెల్ల మెల్లగా పెరగటం మొదలైన తరువాత అతనిలో బుద్ధి పెరగటం ప్రారంభమవుతుంది, పిల్లల్లో పెద్దలకున్నట్లు బుద్ధి ఎందుకు ఉండదని నేను ఎన్నోసార్లు ఆలోచిస్తాను. దీనికి నాకు సమాధానం దొరికింది. మన మస్తిష్కంలో ఒకరకమైన గదుల్లాంటి కణాలు (cells) వుంటాయి. ఈ కణాలలో రక్తప్రసరణ ఎంత అధికంగా వుంటే అంత అధికంగా గుణాలు బహిర్గతమవుతాయి. ప్రకృతి నియమానుసారం మనలోపల విశేషమైన సంస్కారమైన బుద్ధి జ్ఞానం ఉత్పన్నమవుతుంటాయి. ప్రతి ఒక్క మనిషి ప్రకృతి వేరువేరుగా ఉంటుంది. పెరిగిన వాతావరణం, చుట్టూరా ఉన్న సంస్కారాలకు అనుగుణంగా పిల్లవాడిలో బుద్ధి వికసిస్తుంది. ఆ పిల్లవాడే పెద్దవాడై బుద్ధి వస్తే "ఈ ప్రపంచానికి యజమాని ఎవరు? దీనిని సృజించిన ఆ విధాతఎలా

ఉంటాడు?" అనే ఆలోచనల్లో పడతాడు బుద్ధి వికసించని వాడు ఏం ప్రశ్నించు కుంటాడు? ఎవరిని నమ్ముతాడు? అలాంటివాడు రాముని నమ్మడు, కృష్ణుని నమ్మడు. మరెవరినీ విశ్వసించడు.

ఎవరిలోనైతే బుద్ధి తత్వం లేదో వారు రాముని కూడా పూజించలేరని రుజువవుతున్నది. బుద్ధిని మేల్కొలుపడానికి జీవించి ఉన్న గురువుయొక్క అవసరం ఎంతో వుంటుంది. అందుకే సంతులు గురువు స్థాయిని చాలా ఉన్నతంగా వుంచారు. అంటే గురువుకు ఉన్నతమైన స్థాయిని కల్పించారు, గురు నామం ఎవరిది? ఏది గురునామం? ఫకీర్ చంద్‌దా, మహర్షిదా? ప్రాపంచిక దృష్టితో బయటి గురువును విశ్వసిస్తాం, కొలుస్తాం. ఎందుకంటే బాహ్యగురువు మనకు సత్యమైన బుద్ధి, సత్యమైన జ్ఞానం, వాస్తవం చెప్పి, చూపించి మనకు శాంతి, సుఖం, ప్రదానం చేయటంలో సాయ పడతాడు. కానీ సద్బుద్ధి, జ్ఞానం, పరమశాంతే అసలైన గురువు.

ఇక ఇపుడు నన్ను నేను ప్రశ్నించుకుంటాను, "ఫకీర్ చంద్! ఇతరులకు నీవు శాంతి మార్గం చూపిస్తున్నావు. మరి నీకు శాంతి లభించిందా? బుద్ధితో నాకు సుఖం దొరికిందనే చెప్పాలి. నా బుద్ధి ఏదో ఒక వస్తువు అన్వేషణలో ఉండేది. అది సమాప్తమైంది. గురుమతం అంటే ఏమిటి? జ్ఞానం, వివేకం, విచక్షణలే గురుమతం. నేను మొదట వివేకినికాను, కేవలం ప్రేమికుడిని, నేనెంతగా దాతా దయాళ్‌జీ మహారాజ్‌ను ప్రేమించేవాడినో ఆయనంతగా నన్ను హెచ్చరించేవాడు.

"కర్ సత్సంగ్ వివేక్ కె సాథ్-తేరే గురు సీస్ రహే గురుకా హాథ్"

అనేవాడు.

సత్సంగాన్ని విచక్షణతో, ఆసక్తితో, తెలివిగా గ్రహించని మనిషిపై గురుకృప ఉండదు. కానీ ఈ విచక్షణ బుద్ధి అందరి భాగ్యంలో, అందరి అదృష్టంలో ఎందుకు వుండదు? దీనిని నేను తెలుసుకోలేక పోయాను. ప్రతి విషయం, ప్రతిఅంశం వ్యక్తి యొక్క స్థితిని బట్టి, పరిస్థితినిబట్టి చెప్పబడుతుంది. కేవలం పుస్తకజ్ఞానంతో లాభం కలుగదు. స్వీయానుభవాలు ఎంతో లాభదాయక మవుతాయి. నిన్ను నీవు గుర్తించు. గురువచనాలని శ్రద్ధగా విను. వాటిని

ఆచరించు. నీ అనుభవాలతో కలుపుకో, ఒక వేళ అవి సరైనవే అనిపిస్తే ఆచరణలో పెట్టు. నీవు తప్పకుండా సఫలం చెందుతావు. స్వయంగా అనుభవంలో చూడనివారు, అంతిమ అవస్థలో పైకి చేరలేరు. ఈ శబ్దంలో దాతా దయాళ్ అంటున్నాడు గురుమతంలోకి వచ్చి అసలు విషయాన్ని విస్మరించారు. గురువు దేహాన్ని గురువుగా భావిస్తున్నారు. ఫకీర్ చంద్‌నే గురువుగా భావిస్తున్నారు మీరు ఫకీర్ చంద్ మనస్సు, దేహం, నామం, ముఖం, గడ్డం గురువుకాదు. ఫకీర్‌చంద్ నోటినుండి ఏజ్ఞానమైతే వెలువడుతున్నదో అది గురువు. ప్రారంభంలో శిష్యుడు బయటి గురువును విశ్వసించితీరాలి. ఎందుకంటే అప్పటికి అతనికి గురువు అంటే ఏమిటో తెలియదు. ఉదాహరణకి పసిపిల్లవానికి దెబ్బతగిలినా, కిందబడినా వెంటనే తల్లి దగ్గరకి పరుగెత్తుతాడు. వాడికి తనదంటూ బుద్ధి, జ్ఞానంవుండదు. తల్లేసర్వం అనుకుంటాడు. వాడి బాధను తల్లి తీర్చవచ్చు, తీర్చలేకపోవచ్చు. అది వేరే విషయం. అదేవిధంగా ఏ శిష్యుల బుద్ధి ఇంకా పరిపక్వం కాలేదో వారికి పిల్లల మాదిరిగానే పరుగెత్తి గురుశరణంలోకి వెళ్ళవలసి ఉంటుంది, ఎవరైతే రాముని గాని కృష్ణుని శరణంలోనికి వెళ్తారో వారికి సాయం అప్పటికి అవశ్యం దొరుకుతుంది. కానీ సుఖదుఃఖాల నుండి విముక్తి దొరుకదు. శాస్త్రాలు, గ్రంధసాహిబ్‌లు రామాయణాలు చదవటం వల్ల కూడా శాంతి దొరకదు. వీటిని చదివితే లాభం అసలే వుండదని నేను చెప్పటంలేదు. చదువులో మనస్సు నిమగ్నం చెందుతుంది, అధ్యయనం వలన మనిషి ఏదోకొంత నేర్చుకుంటాడు కానీ సుఖదుఃఖాల నుండి విముక్తి దొరకదు.

సురత్-శబ్దయోగం దుఃఖాల్ని కొంత తగ్గిస్తుందని, సురత్ శబ్దమే నామ దానమని ఒక శబ్ద్‌లో దాతాదయాళ్‌జీ మహారాజ్ అన్నాడు. ఇంకా మరి కొందరు సంతులు కూడా చెప్పారు, నిజమే! సురత్-శబ్ద్ కర్మల్ని తగ్గిస్తుంది. కాని ఎవరి కర్మలని? ఎవరైతే గురుపరాయణులో, ఎవరికైతే పూర్ణ పురుషుని సంపర్కం లభిస్తుందో వారి కర్మలను తెంచుతుంది. పూర్ణ పురుషులంటే ఫకీర్ చంద్, మహార్షీజీలు కారు. సత్యమైన జ్ఞానం, సత్యమైన వివేకాలే పూర్ణగురువులు. ఈ జ్ఞానం బోధించడానికే దాతా దయాళ్ ఈ శబ్దం రాశాడు.

సాధో గురుకా రూప్ లఖావూం ।
కోయి ఆవే మేరీ సభామే, గురుకా రూప్ లఖావూం॥

గురువు దయతో నీవు నీ అంతరంలో దర్శించేరూపం గురువు యొక్క అసలు రూపంకాదు. అదిమాయ, నీ మనస్సు యొక్క విశ్వాసం. నీవు విశ్వసించిన రూపం. ఉదాహరణకి ఒకస్త్రీ ఉంది. ఆమెను కొడుకు తల్లిగా భావిస్తాడు. అన్న చెల్లిగా భావిస్తాడు. అంటే ఆమెను భావిస్తున్న వారి దృష్టిలో ఆలోచనా విచారాల్లో తేడా ఉన్నది. ఆ భావాలే, విచారాలే లాభమో, హానో కలిగిస్తాయి. దాతా సెలవిస్తున్నాడు.

"సత్ రజ్ తమ్‌కీ హద్‌సే బాహర్, గురుమూరతి దరసావూఁ "

గురువంటే ఏమిటి ? ఎవరు ? మనసులో తలెత్తే విచారాలను ఋషులు మూడు రకాలుగా విభజించారు. సత్వ, రజో, తమో గుణాలని మూడు భాగాలు చేశారు. సత్యప్రియులు, పరోపకారులు, మంచి మనుషులైన వారి అంతరంలో తలెత్తే విచారాలు సత్వగుణ ప్రధానమైనవి. కొట్లాటాలు, స్పర్ధలు, శత్రువులు, చంచలతతో కూడిన విచారాలు వుంటే అవి రజోగుణ సంబంధమైనవి. తినటం, తాగటం, పడుకోవటం చేసే వ్యక్తులు, బుద్ధి పదునుగాలేనివారిని తమోగుణ ప్రధానమైన వారంటారు. తమోగుణం, రజోగుణం, సత్వగుణాలనే త్రిగుణాలకు అతీతంగా వున్న గురు రూపాన్ని ఆవిష్కరిస్తానంటున్నాడు దాతా దయాళ్. అంటే ఆయన అభిప్రాయమేమిటి? మనస్సు యొక్క సంకల్పాన్ని విడిచి నిన్ను నీవు మనసు నుండి పైకి తీసుకు వెళ్ళడమే సత్వ, రజో, తమో గుణాల నుండి బయట పడడం, త్రిగుణాలకు అతీతంగా వుండటం. గురు రూపాన్ని దర్శించడానికి ఎవరు సమర్థులు? తమ మనస్సులోని విచారాలను, ఆలోచనలను పెనుగులాటలను, ద్వైధీ భావనలను విడువగలిగిన వారే గురురూపాన్ని దర్శించడానికి సమర్థులు.

"నిర్గుణ్ సగుణ్ దేహనహీఁ జాకే, అద్భుత్ భేద్ బతావూఁ "

గురువు యొక్క అసలు రూపం సగుణం కాదు. నిర్గుణం కాదు. గురువు దేహధారి కాదు. ఆయన రూపం అద్భుతం, అద్వితీయం, అనుపం. స్వామీజీ అంటాడు.

"గురునే దీనా భేద్ అగమ్ కా, సురత్ చలీతజ్ భేద్ ధరంరా ।
ఖటకన్ ఘూటా దహలో హరంకా, సంశయ్ భాగా జనమ్ మరన్‌కా ॥"

గురువు ఏం చేస్తాడు? రహస్యం విప్పిచెబుతాడు. ఏ రహస్యం? అగమ రహస్యం. కానీ ఇది త్వరగా లభించదు. దీనికిఎంతో సమయం పడుతుంది. ఒకవేళ నీకొడుకు రెండో తరగతి విద్యార్థిఅనుకో వాడికి అయిదవ తరగతి పాఠాలు బోధిస్తే అర్ధమవుతాయా? ఆకళింపు చేసుకోగలడా? అలాగే ఇది కూడా ఎవరికైతే పూర్ణ పురుషుని సత్సంగం లభించిందో, ప్రాపంచిక చింతలు, కోరికలు లేవో వారే గురు రహస్యాల్ని గుర్తుపట్టగలరు. గురువును అంతరంలో అన్వేషించ సమర్థులు. గురువును లేదా భగవంతుని ప్రాపంచిక వస్తువుల్ని ఇమ్మని కోరే వాళ్ళని బిచ్చగాళ్ళతో పోల్చవచ్చు. బిచ్చగాళ్ళకి విలువుండదు. అలాగే భగవంతుని వద్దకెళ్ళి, లేదా గురు సన్నిధిలో కూర్చుని నాకిది కావాలి, అది కావాలి అని అడిగేవాళ్ళని ప్రకృతి బిచ్చగాళ్ళను చూసినట్లే చూస్తుంది. విలువ ఇవ్వదు. భగవంతునో, గురువునో ఏదైనా కోరాలని నీకుంటే ఆయన్నే నీ వశం కమ్మని కోరుకో, సాక్షాత్ గురువే, భగవంతుడే నీవాడైతే ఇక నీకింకేం కావాలి? దాతా దయాళ్ కొత్త రహస్యాన్ని విప్పి చెబుతున్నాడు.

"హాడ్ మాంస్ నాడి నహీం జాకే, వాకే రూప్ న నావూం"

గురువుకు పేరులేదు. గురువంటే ఎముకలు, మాంసంతో కూడిన శరీరం కాదు. మేమంతా రక్తమాంసాలతో నిండివున్న దేహధారులమే. అసలైన గురువు నీ అంతరంలోని నీ మూలం, జ్ఞానం దానిని నీవు ఎప్పుడు అనుభవంలోకి చేసుకోగలవు ? మనసును విడిచి సాగితేనే నీవు అర్థంచేసుకోగలవు. ప్రాపంచిక ఇచ్ఛలు నీలో వుంటే మనసును విడిచిపోవటం అసంభవం. మనసులో ఇహలోకపు ఆలోచనలు, కోరికలు, స్వార్థాలు ఏమి ఉండకూడదు. ప్రాకృతిక ఇచ్ఛలు అంటే ఆహారం తీసుకొవటం, నీళ్ళుత్రాగటం, మలమూత్ర విసర్జన మొదలైనవాటిని నిరోధించటం కష్టం. వీటిపై ఆశలు పెట్టుకునేవారు అభ్యాసంలో కూర్చోగానే మనస్సు వికలంచెందుతుంది.

అసలైన గురువు నిర్గుణుడో, సగుణుడో కాదు. ఆయన అసలు స్వరూపం. గుణం ఏమిటి? ఆయన మూలపురుషుడు. ఆయన ఉన్న స్థానంలో నీకు నీ శరీరం పైనధ్యాస వుండదు. మనసులో ఆలోచనలు, విచారాలు చెలరేగవు. అందరినీ 'గురుదేశానికి గురు నివాసానికి తీసుకుపొమ్మని' దాతా దయాళ్ నన్నాజ్ఞాపించాడు ఫకీర్! ముందుగా నీవు గురుదేశాన్ని దర్శించావా అని నేను ప్రశ్నించుకుంటాను.

"ఔను చూశాను," "ఎలా చూశాను?" దాతా దయాళుని కృపవల్ల మీ సత్సంగీయుల దయ వల్ల చూశాను. అందుకే సత్సంగీయులైన మీ అందరికీ హృదయ పూర్వకంగా నమస్కరిస్తాను. నేను చేయగలిగిన సేవ చేస్తాను. నేను గురువునీ, మహాత్మునీ కాను. నేను గురుమతాన్ని సంపూర్ణంగా అర్ధం చేసుకున్నానని మాత్రం చెప్పగలను.

"సబ్ కా సబ్‌మే సబ్‌సే న్యారా, మరమ విచిత్ర జతావ్రా "

గురువు అందరివాడైనా ఎవరికీ చెందనివాడు. అందరికీ అతీతుడు ఎలా అయ్యాడు? మనసు కల్పన అనే జ్ఞానం అయిన వ్యక్తి మనసు నుండి వెళ్ళి పోగలడు. అంటే మనసు కల్పించే చిత్తవికారాలకు, భ్రమలకు, కోరికలకులొం గడు. మనసుకు లోబడకుండా మనసును విడిచిపైకి వెళ్ళి పోతేనే అక్కడ గురు రూపం దర్శనమవుతుంది. కాని గురువు ముందుగా శరీరధారణచేసి నీకు దర్శన మిస్తాడు. నీకు మార్గం చూపిస్తాడు. శరీరాన్ని అందరూ పొందవలసిందే! శరీరం లేకుండా ఎలా ఇన్మిస్తారు? సాధువులూ, సంతులు, అవతారాలు అందరూ శరీర రూపంలోనే రావాల్సిందే అయితే వాళ్ళకీ. మామూలు జనానికి తేడా ఏమిటంటే వాళ్ళు మిగతావాళ్ళలాగా ప్రాపంచిక ప్రలోభాలకు లోబడక, తాము ఈ లోకానికి వచ్చిన పనిని నెరవేర్చుకుని తమ నిజగృహానికి వెళ్ళి పోతారు. ప్రపంచంలో ఉంటూ ప్రాపంచికుల్లాగే పనులు చేస్తూకూడా ప్రపంచ వ్యామోహంలో బంధింప బడకుండా ఉండటమే వారి ప్రత్యేకత. ఇదే సంతుమతరహస్యం. హిందూ, సూఫీ మొదలైన అన్ని ధర్మాల రహస్యం కూడా ఇదే. ఈ విషయం అర్ధమైతే వ్యక్తి జీవనం బాగుపడుతుంది. లేకుంటే జీవితాంతం ఎదురు దెబ్బలు తింటున్నా లాభం మాత్రం వుండదు.

నా అదృష్టం బాగున్నందున దాతా దయాళ్ నాకు దొరికారు. ఎంతో అభ్యాసం చేసేవాడిని "నాలో ఇది తక్కువుంది" "అది తక్కువుంది" అని దాతాకు ఉత్తరాలు రాసేవాడిని. ఆయన వెంటనే జవాబు రాసేవారు "నీలో ప్రాపంచిక వాసనలు ఇచ్ఛలు వున్నాయి. నిన్ను సంత్‌ను చేసిన నీ గురువు నిన్ను పూర్తిగా సంత్‌ను చేసి తీరుతాడు" అంటూ "తూ ఫకీర్ బన్ ప్యారే" అని శబ్దం రాశారు. ఆయన నన్ను సంపూర్ణంగా సంత్‌ను చేశాడు. శరీరం ఉన్నంత వరకు మనసు కూడా ఉంటుంది. మనసు బంధనాల్లో చిక్కుకోకుండా, దీని

రూపాన్ని తెలుసుకుని నిన్ను నీవు వేరే అని గుర్తించుకోవాలి. ఈ విషయమే దాతా చెబుతున్నారు.

"సబ్‌కా సబ్‌మే సబ్‌సే న్యారా, పరమ విచిత్ర బతావూఁ"

నీ అంతరంలో ఉన్న ఒక వస్తువు మనసులో నిలిచే బాబాఫకీర్ రూపంను తయారు చేస్తుంది. ఆ వస్తువు అందరిలోనూ ఉంది. మనస్సు, బుద్ధి, చిత్తం అందరిలో ఉన్నాయి. దాతా అంటున్నారు-

"రూప్ అరూప్ స్వరూప్ అనూపా నిరాకార్ ఠహరావూఁ"

గురువుకు రంగులేదు, రూపంలేదు. ఆయన నిరాకారుడు. అసలైన భగవంతుడు ఇక్కడ ఉండడు. సూర్యకిరణాలు పృథ్విపైకి వస్తాయి కానీ సూర్యుడు స్వయంగా రాడు. ఒక వేళ సూర్యుడు పృథ్విపై దిగితే పృథ్వియావత్తూ మండిపోయి భస్మమవుతుంది. అదే విధంగా అసలైన భగవంతుడు భూమిపైకి దిగివస్తే నీవూ నేనూ యావత్ప్రపంచం సమాప్తం అవుతుంది. నీవు నిజంగా భగవంతుని ప్రేమించగోరితే, సేవించగోరితే సాటి మనిషిని ప్రేమించు, సేవించు. సూర్యకిరణంలా ఆత్మ పరమాత్మనుండి విడివడి జీవ దేహంలో ప్రవేశిస్తుంది. మనమంతా ఆ పరమ తత్వాధారుని అంశనుండి వెలువడినవారమే! మనలో ఆయన అంశ వుంది. ప్రపంచంలో వున్న వ్యక్తులందరిలో భగవదంశ ఉందని అందరినీ సేవించటం అసంభవం, కనుక ప్రకృతి నీ చుట్టూ నియమించిన నీకు ప్రసాదించిన మనుషుల్ని ప్రేమించు. ఉదాహరణకి నీ తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, అక్కచెల్లెళ్ళు, అన్నదమ్ములు, అత్తమామలు మొదలైన వారందరినీ స్వార్థరహితుడవై సేవించు. సంతానాన్ని సంతానం దృష్టితోనే ఉత్పన్నం చేయాలి. గృహస్తులు వృద్ధులైన తల్లిదండ్రుల్ని సేవించాలి. మహిళలు భర్త, అత్తమామలు, పరివారంలోని మిగతావారిని సేవించాలి. ఈ విధంగా చేస్తే ప్రాపంచిక కష్టాలు దూరం అవుతాయి.

రాధాస్వామీ చరణ్ శరణ్ బలిహారీ, పల్ పల్ గురు గుణ్ గావూఁ

నేను మహర్షి లేదా ఆగ్రా రాధాస్వామీ దయాళుని సద్గుణాల్ని గానం చేయను. నేను పరమతత్వ ఆధారానికి శరణాగతుడుగా ఉంటాను. మీరు నా

దగ్గరికి వస్తారు గనుక మీకు నా అనుభవాలనే చెబుతాను. కేవలం శరణాగతమే నా ధర్మం. నెలకో రెండు నెలలకో ప్రకాశం, శబ్దలను కూడా విడిచిపెట్టి, వాటికి అతీతమైన స్థానంలో విశ్రమించే అవకాశం లభిస్తుంది. అప్పుడు అక్కడ నిశ్శబ్దం వినా ఏమీ వుండదు. నీవు లేవు. నేనులేను, గురువులేడు, శిష్యుడు లేడు. అదొక అవస్థ, స్థితి. నేను అనే అహంకారం మనలో వచ్చి మనిషిని ఆడిస్తుంది శరీరానికి అహం, మనసుకు అహం, సురత్‌కు అహం ఆత్మయొక్క అహం. దాతా దయాళుని దయవల్ల నా నాలుగు అహాలు, నేను అనే స్వార్థ భావన సమాప్తమై నేను ఈ అహం నుండి బయటపడ్డాను.

నేను శరణాగతుడనయ్యాను. మీరు స్వయంగా అనుభవంలో చూడనంత వరకు శరణాగతులు కాలేరు అందుకే మీమీ అంతరాల్లోకి వెళ్ళి అనుభవంలోకి తెచ్చుకొనండి. ప్రాపంచిక మోహాన్ని మెల్లమెల్లగా విడిచిపెడుతూ ఉండండి. ఏదైనా ఇతరులకి ఉపదేశింపదలిస్తే దానిని ముందుగా మీరు ఆచరించి మరొకరికి బోధించండి. మీరు స్వయంగా ఆచరించకుంటే మరొకరికి చెప్పే అధికారం మీకులేదు.

జ్ఞాపకం ఉంచుకోండి! మీకు గురువు ఇచ్చిన నామం ఏమిటి? అది ఏ సత్యాన్ని వాస్తవాన్ని ప్రకటిస్తుంది? అనే దానికి అర్థం చేసుకుని మీరు నామం జపిస్తే, మీకు లాభం కలుగుతుంది. ఒకవేళ నీకు నామం యొక్క అసలైన అర్థం తెలియకుంటే లక్షలాదిసార్లు నామాన్ని జపించినా లాభంలేదు. నిమ్మకాయ పేరు వినగానే నీ నోరూరుతుంది. ఎందుకు? నిమ్మకాయ రుచి మీకు తెలుసుగనుక. దాని రుచి, విషయం తెలియనివారికి నోరూరదు. అలాగే నామం అంటే ఏమిటో స్పష్టంగా అర్థం చేసుకున్నాకే ముందుకు నడువండి.

ఒక సామెత వుంది-

"మేల్ మిలేకా మేలా, గురు మిలేకా చేలా"

ఈ మార్గంలో నడిచినందున నాకు శాంతి దొరికింది. ఏ పరమ తత్వాధారుని వెదుకుతూ తిరిగి వాడినో ఆయన దర్శనం కలిగింది. ఆయన ఎవరో, ఏమిటో తెలిసింది.

-: అందరికీ శాంతి - అందరికీ రాధాస్వామి :-

చరణ శరణకీ వందనా నిత్ కోయి ఔర్ న కామ్
గురు బసో చిత్ ఆయే మేరే బక్షదో నిజనామ్

తేరి శరణాగతి పలవా ఫిర్ కిస్‌కీ రఖూఁ ఆస్
ఆస్‌తో తేరీ దయాకీ జగ్ సె రహూఁ ఉదాస్

రూప్ ధ్యావూఁ నామ గావూఁ శబ్దరాతామన్
ఆఠోయామ్ తేరాహీ సుమిరణ్ భాగ్య మేరా ధన్

శీష్ పర్ నిజకర కమల్ ధర్ లియా చరణ్ లగాయ్
పతిత పాపీ తర్‌గయా గురు శరణ్ తేరీ ఆయ్

ముక్తికీ నహీఁ చాహ మన్‌మె భక్తి ప్యారీ లాగ్
రాధాస్వామీకీ దయాసే భాగ్యపూరణ్ జాగ్

※

ఈ పుస్తకం ముద్రణార్థం ద్రవ్య విరాళమిచ్చిన వారు
డాక్టర్ జి. రాజేశ్వరరెడ్డి, రూ. 516/-, S/o. గోలి లింగారెడ్డి,
దయాల్ క్లినిక్, ఆసిఫాబాద్.